హైదరాబాద్ వార్త

నగరంలో హత్యల కలకలం

తీవ్ర గాయాలపాలైన వాసవి, యువతిపై దాడి చేసిన ప్రేమోన్మాది గణేష్

కాటేదాన్‌లో దుకాణాలు ముందు హత్యకు గురైన ప్రకాష్, గుర్తు తెలియని వ్యక్తి

ప్రేమను అంగీకరించడం లేదని యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది

కొన ఊపిరితో చికిత్స పొందుతున్న యువతి

కాటేదాన్ ప్రాంతంలో అర్ధరాత్రి జంట హత్యలు

అజంపురలో వ్యక్తి హత్య

వివాహేతర సంబంధమే కారణమై ఉండవచ్చని పోలీసుల అనుమానం

హత్యకు గురైన యూసుఫ్ మృతదేహం

నార్సింగి.. తన ప్రేమను అంగీకరించడం లేదన్న కోపంతో ఓ ప్రేమోన్మాది ప్రియురాలి గొంతు కోసి పారిపోయాడు. యువతి కొన ఊపిరితో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ దారుణ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు మండలం పిడుగురాళ్ల గ్రామానికి చెందిన నర్సిహ్మా కుమార్తె వాసవి(22) గత కొంత కాలంగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తుంది. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని ఇందిరానగర్ వద్ద ఉన్న హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగానికి వెళ్లి వస్తుంటుంది. గణేష్ అనే యువకుడు మంగళవారం రాత్రి ఇందిరానగర్‌లోని జెకెగ్రాండ్ ఉమెన్స్ హాస్టల్‌కు వచ్చి తన ఎలక్ట్రిక్ స్కూటి (టిఎస్07జెపి 2960)పై ఆమెను మాట్లాడుకుందామని వెంట తీసుకెళ్లాడు. గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామంలోని టిగ్రిల్ హోటల్ వెనుక వైపుకు తీసుకెళ్లాడు. అక్కడ తనను ప్రేమించాలని సదరు యువకుడు ప్రతిపాదించడంతో ఆమె నిరాకరించింది. దీంతో కోపోద్రేకుడైన గణేష్ తన వెంట తెచ్చుకున్న చాకుతో ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాడు. గొంతు కోసేందుకు యత్నించడంతో ఆమె తన చేతులను అడ్డుపెట్టింది. అయినా వినకుండా గొంతు కోశాడు. చేతులు, గొంతుకు తీవ్ర గాయాలు అయ్యాయి. భయపడ్డ యువతి పెద్దగా కేకలు వేయడంతో అటుగా వెళ్తున్న వారు దగ్గరికి వచ్చారు. ప్రజలు దగ్గరకు రావడంతో గణేష్ అక్కడి నుంచి పారిపోయాడు. స్థానికులు 100.కు ఫోన్‌చేసి ఈ విషయంను తెలిపారు. నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి సదరు యువతిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మైలార్‌దేవ్‌పల్లి.. కాటేదన్ ప్రాంతంలో దుకాణాలు ముందు నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో మోదీ అతి కిరాతంగా హత్య చేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రకాష్ (55) దుర్గానగర్ చౌరస్తా నుంచి శంషాబాద్ వెళ్లే రహదారిలో ఫుట్‌ఫాత్‌లపై దుప్పట్లు విక్రయించే షాపులో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అరుగుపై ప్రకాష్ నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో అతని తలపై కొట్టి దారుణంగా హత్య చేశారు. కాగా ఈ హత్య జరిగిన ప్రదేశానికి ఐదు వందల మీటర్ల దూరంలో రోడ్డు ప్రక్కన నిద్రిస్తున్న గుర్తు తెలియని బిక్షాటన చేసే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గ్రైనేటి రాయితో తలపై మోదీ దారుణంగా హత్య చేశారు. ఈ హత్యలు మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండున్నర గంటల సమయంలో జరిగి ఉంచవచ్చునని, అదే విధంగా ఒకే వ్యక్తి ఇద్దరినీ హత్య చేసి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇద్దరి మృత దేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

మలక్‌పేట.. పట్టపగలు నడిరోడ్డుపై ఓ యువకుడిని కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరి ధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి కథనం ప్రకారం ఖాలికబర్ ప్రాంతానికి చెందిన యూసుఫ్ (30) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన అక్రం (20) ఆటో డ్రైవర్ తరచుగా యూసుఫ్ భార్యతో అక్రం ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేవారు. ఇది గమనించిన యూసుఫ్ తన భార్యను మందలించడంతోపాటు అక్రంను నిలదీసాడు. దీంతో యూసుఫ్‌కు అక్రంకు మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో బుధ వారం మధ్యాహ్నం 1.45 గంటలకు మీర్‌చౌక్ నుండి అజంపుర వైపుకు నడుచుకుంటూ వెళుతున్న యూసుఫ్‌ను అజంపుర ఫిర్‌దోస్ హోటల్ వెనుకవైపున రోడ్డు వద్ద అక్రమం (20) తన స్నేహితుడు సోహబ్ (30)తో కలిసి యూసుఫ్‌పై కత్తులతో దాడి చేసి హత్య చేసిపారిపోయారు. సమాచారం తెలియడంతో వెంటనే చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి, ఎస్ఐలు, సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరించడంతోపాటు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. నిందితులకోసం రెండు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అక్రమ సంబంధమే హత్యకు దారి తీసిందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా చార్మినార్ వద్ద జరిగిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

హేమంత్ శర్మకు విభూషణ రత్న అవార్డు

కంటోన్మెంట్, జూన్ 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డులోని కాకగూడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరాంజనేయ స్వామి, కాశి విశ్వేశ్వర స్వామి, గురు దత్తాత్రేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ఎం.హేమంత్ శర్మకు జ్యోతిశ్య వేద విభూషణ రత్న అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది.

నగరంలో మోస్తారు వర్షం తడిసిముద్దైన జనం

పలుచోట్ల రోడ్డుపై నీరు.. ట్రాఫిక్ జాం

హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త: అధిక ఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరైన నగర వాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. ఖైరతాబాద్, ఎర్రమంజిల్ ,పంజాగుట్ట, కాలాపత్తర్, చంపాపేట్, సైదరాబాద్, సరూర్ నగర్, సంతోష్‌నగర్, కోఠి, అబిడ్స్, బేగం బజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్, కుషాయిగూడ, కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లి, మేడ్చల్, గండి మైసమ్మ, దుండిగల్, బహదూర్‌పల్లి, సికింద్రాబాద్, బేగంపేట్, బోయిన్‌పల్లి, అల్వాల్, తిరుమలగిరి, చిలకలగూడ, మారేడుపల్లి, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి ,విద్యా నగర్, ఆడిక్‌మెట్, గాంధీ నగర్, రాంనగర్, నాచారం, మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో వివిధ పనుల మీద బయటకు వచ్చిన వారి తడిసి ముద్దయ్యారు. కొన్ని చోట్ల రహదారులపై నీరు నిల్వడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

సెలవులు మంజూరు చేయడం లేదు

టిజెఎంయు ప్రధాన కార్యదర్శి హనుమంతు మూదిరాజ్

చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాల నుంచి టిఎస్ఆర్‌టిసిలో ఎన్నికలు జరపడం లేదని, వెంటనే ఎన్నికలను నిర్వహించి ట్రేడ్ యూనియన్‌ల ప్రాతినిధ్యాన్ని తిరిగి పునరుద్ధరించాలని టిఎస్ఆర్‌టిసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు మూదిరాజ్ కోరారు. ఈ మేరకు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖరంను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పిం చారు. 2017 నుంచి టిఎస్ఆర్‌టిసిలో రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్‌గా తాము ఉన్నామని, కాగా 2019 అక్టోబరు 5వ తేదీనుంచి నవంబరు 28 వరకు సమ్మెకు దిగామని, ఆ తర్వాత టిఎస్ఆర్‌టిసి యాజమాన్యం యూనియన్ ప్రతినిధులను అనుమతించకపోవడంతో ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, యాజమాన్యం ఒక్కరోజు కూడా సెలవులు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి మల్లారెడ్డి మెడికల్ కళాశాలలో ఈడీ సోదాలు

జీడిమెట్ల, జూన్ 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మెడికల్ కళాశాలలో సీజీ సీట్ల అవకతవకలపై సోదాల్లో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం సోదాలు నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డికి చెందిన మెడికల్ కళాశాలలో సీట్ల విషయంలో అవకతవకలు జరిగాయనే సమాచారం మేరకు ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. మల్లారెడ్డి ఆసుపత్రి, కళాశాలల వద్ద పోలీసు బృందాలతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టి మరీ ఆకస్మికంగా సోదాలు నిర్వహించడం పట్ల యాజమాన్యం, సిబ్బంది షాక్‌కు గురయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రాంతాల లోని వివిధ మెడికల్ కళాశాలల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించినట్లు సమాచారం. మల్లారెడ్డి ఆసుపత్రిలోకి చికిత్స అత్యవస రమైన వారిని మాత్రమే అనుమతించిన అధికారులు ఇతరులను లోనికి అనుమతించడం లేదు. ఈ దాడులతో మరోసారి మంత్రి మల్లా రెడ్డి హాట్‌టాపిక్‌గా మారారు.

సమస్యలు పరిష్కరిస్తేనే ప్రజలు గుర్తిస్తారు

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

కృష్ణస్వామిని సన్మానిస్తున్న స్కూల్ టీచర్లు

తార్నాక, జూన్ 21 ప్రభాతవార్త: సమస్యలు పరిష్కరిస్తేనే ప్రజలు గుర్తిస్తారని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. లాలాపేట్ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణస్వామి డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ దృష్టికి తీసెకెళ్లారు. అందుకు స్పందించిన పద్మారావుగౌడ్ మన బస్తీ బన బడి కార్యక్రమంలో స్కూల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సమస్యలపై స్పందించిన నాయకుడు కృష్ణస్వామిన స్కూల్ టీచర్లు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ నిరంతర ప్రజల్లో ఉండి వారిని పట్టించుకున్నప్పుడే వారు ఆదరిస్తారని పేర్కొన్నారు. కృష్ణస్వామిని ఆదర్శంగా తీసుకొని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేలా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మారావు తనయులు రామేశ్వర్ గౌడ్, కిషోర్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు డిప్యూటీ స్పీకర్ ఘన నివాళి

సికింద్రాబాద్.. తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరంతరం తపించిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్‌కు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ బుదవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతో తన వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

పాత విధానాన్ని అమలు చేయాలి : శంకర్ రావ్

సికింద్రాబాద్‌లో జాతీయ పింఛన్ పథకానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న రైల్వే మంజ్దూర్ యూనియన్ నేతలు శంకర్‌రావ్

కంటోన్మెంట్, జూన్ 21 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెట్టిన నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయం సంచాలన్ భవన్, హైదరాబాద్ భవన్ పరిసర ప్రాంతాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్ రావ్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యమాలు, ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

ఉపా కేసును తక్షణమే ఎత్తివేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జి.అనురాధ. చిత్రంలో వి.సంధ్య తదితరులు

సైఫాబాద్, జూన్ 21 ప్రభాతవార్త: ప్రగతి శీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ వి.సంధ్య, ప్రజాపక్ష మేధావి ప్రొఫెసర్ జి.హరగోపాల్ తదితర 152 మంది ప్రజా సంఘాల నాయకులపై తప్పుడు పద్దతిలో రాజద్రోహ కుట్ర కేసు అయిన ఉపా కేసును తక్షణమే ఎత్తివేయాలని సంఘం రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. అక్రమంగా బనాయించిన ఉపా కేసును ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, సభలు, సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని కార్యవర్గం పిలుపునిచ్చింది. బుధవారం ఎన్ఎస్ ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సుభద్ర, ఉపాధ్యక్షులు ఎం.సరళ, ఆగబోయిన నర్సక్క, సహాయ కార్యదర్శులు పద్మ, కార్యవర్గ సభ్యులు జి.అనురాధ, జి.భారతి, కె.రాములమ్మ తదితరులు మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు గత ఏడాది ఆగస్టు 19న 152 మంది ప్రజా సంఘాల నాయకులపై తప్పుడు కేసు ఉపా బనాయించారని ఆరోపించారు. వీరంతా మవోయిస్టు పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాల్లో పనిచేస్తూ రాజద్రోహానికి పాల్పడుతున్నారని, కఠినంగా శిక్షించాలని పోలీసులు అక్రమంగా తప్పుడు కేసులు బనాయించారని నిశితంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాడిన వి.సంధ్య, హరగోపాల్, విమలక్క, రఘునాథ్, ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ లాంటి వారందరిని ఉపా కింద తప్పుడు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే కేసును ఉపసంహరించుకోవాలని వారు పోలీసులు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వి.సంధ్య కూడా పాల్గొన్నారు.

జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన ఎమ్మెల్సీ కవిత

బేగంబజార్, జూన్ 21 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడు తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్సీ కె.కవిత అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని జయశంకర్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆయా చితం శ్రీధర్, ఉద్యమనేత, బిఆర్ఎస్ నాయకులు ఆర్వీ మహేందర్‌కుమార్, మాజీ గ్రంథాలయ కమిటి చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి యోగా గొప్ప సాధనంగా నిలుస్తుంది

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

యోగాసనాలు చేస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త: సంపూర్ణ ఆరోగ్యానికి యోగా గొప్ప సాధనంగా నిలుస్తుందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సాధుమర్గి జైన్ సమత యువ సంఘ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం బుధవారం గాంధీ నగర్‌లోని సమతా భవన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యోగా గురు, బిహార్ స్కూల్ ఆఫ్ యోగా, గౌతమ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్, బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు రాజేశ్ రంకా, కార్యదర్శి సుజిత్ శ్రీశ్రీమల్, కోశాధికారి భరత్ సింఘ్వి, సమతా భవన్ ట్రస్ట్ భోర్డు చైర్మన్ ప్రకాశ్‌చంద్‌జీ శ్రీశ్రీమల్, కార్యదర్శి రమేశ్ తితిలియా, కోశాధికారి మనోహర్ డాగా, సద్‌మార్గ్ జైన్ సంఘ్ అధ్యక్షుడు వికాస్ తితిలియా, కార్యదర్శి విజయ్ మునత్, మహిళా మండలి సభ్యులు ప్రేమభాయ్ తితిలియా, సుశీలా కఠారియా, దీపా శ్రీశ్రీమల్, రేఖా సునావత్, అశోక్‌నగర్ శ్రీసంఘ్‌చాలక్ మనోహర్ డాగా, సుజిత్ శ్రీమల్, అంఖేష్ రాథోడ్, అజయ్ కివాస్తా, దినేష్ శుక్లా, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మానసిక రుగ్మతలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉపశమనం కలుగుతుందన్నారు.

కంటోన్మెంటులో ఆశావహుల ప్రయత్నాలు

సేవా కార్యక్రమాలతో దూసుకుపోతున్న నేతలు

ఒకరు ఉపాధి అవకాశాల కోసం జాబ్ మేళాలు ఏర్పాటు

మరొకరు హెల్త్ క్యాంపులు ఏర్పాటు

అధిష్టానం నిర్ణయం ఫైనల్ అంటున్న కంటోన్మెంట్ నియోజకవర్గం ఇంచార్జి మర్రి

బేగంపేట జూన్ 21, ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గంలో నేతలు పోటా పోటీ కార్యక్రమాలతో దూసుకు పోతున్నారు. ఎవరి స్టైల్ లో వారు ప్రజలను కలుసుకుంటూ కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణానంతరం ఆ స్థానాన్ని ఆశిస్తున్న ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసారు. నాడు ఇలాంటి తరుణంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి బరిలో నిలవాలన్న ఉత్సాహంతో ఇప్పటికే పలువురు యువ నేతలు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ తమను ఆశీర్వదిస్తే అన్ని విధాల తోడుగా ఉంటామంటూ వారి మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. కంటోన్మెంట్ నియోజక వర్గం లోని మొత్త 8వార్డులలో ఒక్కో వార్డుది ఒక్కో రకమైన పరిస్థితి. పలు రాష్ట్రాలకు చెందిన విభిన్న ప్రాంతాలు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారుండటంతో పాటు ఆయా సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహులు నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. ఎవరికి నచ్చిన పద్దతిలో వారు కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక నేత ఇటీవల కాలంలో మెగా జాబ్ మేళాను నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయగా, మరోనేత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందించారు. ఇవే కాకుండా ఒకరు బస్తీ నిద్ర కార్యక్రమం పేరుతో బస్తీల్లో నిద్ర చేయడంతో పాటు షీ టాక్స్ కార్యక్రమం ద్వారా మహిళలు, యువతులను కలుసుకుంటూ వారి సమస్యలు తెల్సుకుంటున్నారు. మరో నేత మహిళలు స్వయం శక్తితో ఎదగాలంటే వారి కాళ్ల మీద వారు నిలబడాలని, మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా, ఆనందంగా ఉంటుందని పేర్కొంటూ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు మహిళా దినోత్సవాలను నిర్వహిస్తూ వారికి ఇష్టమైన వస్తువులను అందిస్తున్నారు. ఒకరు కొన్ని సందర్భాల్లో మజ్జిగ పంపిణీ చేస్తుండగా, మరొకరు వేసవి కాలం ప్రారంభం నుంచి కంటోన్మెంట్ నియోజకవర్గం మొత్తంలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి చల్లని తాగు నీటిని అందిస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యను అభ్యసిస్తున్న పేద విధ్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆ నేత తన పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరాలుగా చేపట్టడం గమనార్హం. వీరితో పాటు మరి కొందరు నేతలు తాము కూడా బరిలో ఉన్నామంటూ వారికి అవకాశం ఉన్న సమయంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను కలుసుకుంటున్నారు. కంటోన్మెంట్ బోర్డులో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉద్యోగి సైతం తన ఉద్యోగానికి (వీఆర్ఎస్) ఇచ్చి కంటోన్మెంట్‌లో తన పరిచయాలతో ప్రజలను, నాయకులను కలుసుకుంటూ తన ప్రయత్నాలను ముమ్మరం చేసారు. వీరితో పాటు ఇంకొందరు చాపకింద నీరులా తమ ప్రయత్నాలను చేసుకుంటున్నారు. అయితే అధిష్టానం కంటోన్మెంట్ నియోజకవర్గం ఇంచార్జిగా మర్రి రాజశేఖరరెడ్డిని నియమించడంతో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ నేరుగా ప్రజలను కలుసు కుంటూ సమస్యలు తెలుసుకుంటున్నారు. మల్కాజ్‌గిరి పార్టమెంట్ నియోజకవర్గం ఇంచార్జిగా, కంటోన్మెంట్ నియోజక వర్గం ఇంచార్జిగా ఉన్న మర్రి అండ దండలను కొందరు నేతలు కోరుకుంటుండగా మరికొందరు నేతలు అధిష్టానం వద్ద తమకు సన్నిహితంగా ఉన్న రాష్ట్ర నాయకులతో పైరవీలు చేయించుకునే పనిలో ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ కంటోన్మెంట్ సీటు ఎవరిని వరిస్తుందో మరికొన్ని నెలలు వేచి చూడాల్సిందే.

శ్మశానవాటికల బాధ్యతలను బ్యాగరులకే అప్పగించాలి

మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చెన్నయ్య తదితరులు

హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త: గ్రేటర్‌లో నిర్మిస్తున్న, అభివృద్ధి చేస్తున్న స్మశాన వాటికలపై బ్యాగర వర్గాలకే హక్కులు కల్పించాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య కోరారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శతాబ్దాలుగా శ్మశానవాటికల్లో బ్యాగరులే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని, ప్రైవేట్‌కు అప్పగించడం వల్ల జీవనోపాధి కోల్పోతారన్నారు. బేగంపేట్‌లో అభివృద్ధి చేసిన స్మశానవాటిక బాధ్యతలను సైతం అక్కడే నివసిస్తున్న బ్యాగరుల కుటుంబాలకే కేటాయించాలన్నారు. ప్రభుత్వం అనేక స్మశానవాటికలను అభివృద్ధి చేస్తుందని అదే తరుణంలో వాటి నిర్వాహణ బాధ్యతలను బ్యాగరులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో మాల ప్రజాసంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, ఏరోజి మహేశ్వర్, అనంతరాములు, మాధవి పాల్గొన్నారు.

అక్కన్న మాదన్న మహంకాళి మందిరాన్ని సందర్శించిన కాసాని జ్ఞానేశ్వర్

తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చార్మినార్, జూన్ 21 ప్రభాతవార్త : పాతబస్తీ హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరాన్ని బుధవారం తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సందర్శించారు. ఆలయ కమిటి ప్రతినిధులు ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ 75వ బోనాల జాతర వజ్రోత్సవాలు సందర్భంగా అన్న ప్రసాద వితరణకు తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తన వంతుగా లక్ష యాభై వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు రామ్‌దేవ్ అగర్వాల్, సలహాదారులు డాక్టర్. ఆవుల భరత్

దేవాలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవాలు

పూజల్లో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర దేవా దాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఇవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో బుధవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఛండీ హోమం, అన్నదాన కార్యక్రమం, తిరుమల తిరుపతి దేవస్థానం భక్త బృందం ఆధ్వర్యంలో భక్తిగీతాలాపన, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలచే ప్రవచన కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ఎమ్మెల్యే ముఠా గోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, నగర బిజెపి నేత ఎ.వినయకుమార్, బిఆర్ఎస్‌యువ నేత ముఠా జైసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, ఆకుల శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, రవిశంకర్‌గుప్త, ముచ్చుకుర్తి ప్రభాకర్, తుడుం రాజేందర్, తుడం లక్ష్మి, ముచ్చుకుర్తి పద్మ, ఆలయం అర్చకులు బుగ్గాలక్షీపతిశర్మ, కె.వెంకటాద్రి, ఆచారి, భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్ ఆదివాసీ క్రైస్తవులపై జరుగుతున్న హత్యాకాండపై ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, జూన్ 21 ప్రభాతవార్త: మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ క్రైస్తవులపై జరుగుతున్న హత్యాకాండపై ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్, బిజెపి నేతృత్వంలోని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతోనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్, నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం తదితర ఈశాన్య రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ఉన్న ఆదివాసీ క్రైస్తవ సమాజాన్ని ధ్వంసం చేసి హిందుత్వ కాషాయ రాజ్యస్థాపనలో భాగంగానే మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ పౌరులపై బిజెపి మద్దతు దారుల నేతృత్వంలో అల్లరు , దాడులు, హింస, హత్యలు చేయిస్తున్నారని ఆరోపించారు. దీనికి ఆదివాసీ రిజర్వేషన్‌లను ఓబిసి సామాజిక వర్గాలకు రాజ్యాంగ వ్యతిరేక పద్ధతిలో కేటాయించడం ద్వారా ఈ హింసకు ప్రేరేపణ జరిగిందన్నారు. ఈ హత్యాకాండల వెనుక రాష్ట్ర బిజెపి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ అండదండలతో కాషాయి వర్గం చెలరేగిపోతున్నదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సిలివేరి వసంతరావు, దేవునూరి శ్రీనివాస్, చిప్పరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనా దినోత్సవ' వేడుకలు

సైఫాబాద్, జూన్ 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం నారాయణగూడలోని బాప్టిస్టు చర్చిలో తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్, ట్విన్ సిటిస్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ' ప్రత్యేక ప్రార్థనా దినోత్సవ వేడుకలు' ఘనంగా జరిగాయి. చర్చిలో సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రులు, అధికారులు, ప్రజల కోసం ప్రత్యేకంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ క్రైస్తవ నాయకుడు గోనే సాల్మన్ రాజు, పలువురు పాస్లర్లు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దాసోజు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమం కోసం సిఎ కెసిఆర్ ఆనేక సంక్షేమ పథకాలను చేపట్టారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెందందని తెలంగాణ రాష్ట్రం నేడు భారతదేశానికి తలమానికంగా మారిందని తెలిపారు. శాంతి దూత, కరుణామయుడు ఏసుక్రిస్తు బోధించిన మార్గంలోనే కెసిఆర్ పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను కెసిఆర్ దృష్టికి తీసుకువెళతానని, గత 8 ఎళ్ళలో క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమానికి కెసిఆర్ ఆనేక పథకాలు చేపట్టారని ఆయన వివరించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలని, తిరిగి కెసిఆర్ సిఎం కావాలని క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, బిషప్ తిమోతి, రెవరెండ్ సామ్యేల్‌రాజు, ప్రభోదవిల్సన్, బిషప్ లాజర్‌నాయక్, సిస్టర్స్ హేమలతా, షాలిని తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గండి చెర్వు వెంకన్నగౌడ్

ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వెంకన్నగౌడ్, మహేష్‌గౌడ్, దశరథ్ ముదిరాజ్, నరేందర్ తదితరులు

హైదరాబాద్, జూన్ 21,ప్రభాతవార్త: జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని,దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బిసిలకు కులగణన చేపట్టాలని ,బిసిలకు కేంద్రంలో ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో జూలై 14,15తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గండి చెర్వు వెంకన్నగౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఛలో ఢిల్లీ సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకన్నగౌడ్ మాట్లాడుతూ బిసిలకు అన్నిరంగాల్లో అన్యాయం జరుగుతందని ,బిసిలను ఓట్లేసే యంత్రాలుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 542మంది పార్లమెంట్ సభ్యులు ఉంటే 270మంది బిసి పార్లమెంట్ సభ్యులు ఉండాల్సిన చోట కేవలం 80మంది మాత్రమే ఎంపిలు ఉన్నారన్నాను. ఈకార్యక్రమంలో నాయకులు గాదగోని మహేష్‌గౌడ్, శిలువుమల దశరథ ముదిరాజ్, మాదగోని నరేందర్, మల్లేష్‌యాదవ్, నకిరేకంటి అజయ్‌కుమార్, సూరగాని రాంబాబు, రాజు రజక, నాగార్జున ముదిరాజ్, కృష్ణ నాయి, లక్ష్మణ్‌యాదవ్, సురేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

లక్షరుణం దరఖాస్తుల గడువు 2నెలలు పెంచాలి

బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్

హైదరాబాద్,జూన్ 21,ప్రభాతవార్త: బిసికుల వృత్తిదారులకు లక్షసహాయం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం రెండునెలల గడువు పెంచాలని బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు విద్యానగర్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 20వరకు మాత్రమే గడువు ఉండటంతో లక్షలమంది దరఖాస్తు చేసుకున్నారని మరికొంతమంది సర్వర్‌ప్రాబ్లమ్, ఇన్‌కమ్ సర్టిఫికేట్‌ల వల్ల సమయాని దరఖాస్తు చేసుకోలేదని అందుకే గడువు పెంచాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న వారందరికీ సాకులు చూపకుండా రుణాలు మంజూరు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్‌లు ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి ఇప్పటివరకు ప్రతివార్షిక బడ్జెట్‌లో బిసి ఫెడరేషన్లకు ,కేటాయించిన నిధులు ఎంత ఖర్చు పెట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలని అలాగే పెండింగ్‌లో ఉన్న 5లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అరవిందస్వామి, వెంకటేష్, గణేష్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలా విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

సర్వేనెంబర్ 18లో నాలా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, జూన్ 21, ప్రభాతవార్త : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలా విస్తరణ పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు.బుధవారం సున్నం చెరువు నుంచి లక్ష్మీనగర్ మీదుగా నూతనంగా నిర్మిస్తున్న వరద నీటి కాలువ పనులను ప్రాజెక్టు డియి జాకీర్ హుస్సేన్, టౌన్ ప్లానింగ్ ఎసిపి మల్లేశ్వర్, ప్రాజెక్టు ఏయి రోహిత్, ఏయి రంజిత్‌లతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సున్నంచెరువు నుంచి దిగువగా గాయత్రినగర్, లక్ష్మీనగర్ మీదుగా రెయిన్ వాటర్ వెళ్ళే విధంగా పనులను పూర్తిచేయడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, జ్ఞానేశ్వర్, మల్లిఖార్జున్, రాముయాదవ్, సంజీవ రెడ్డి, కమల్‌వాసన్, యోగిరాజు స్వామి, నాగరాజు, పార్వతమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్‌లో దశలవారీగా రోడ్లు

ఖైరతాబాద్, జూన్ 21 ప్రభాతవార్త: ఖైరతాబాద్‌లోని బస్తీల, కాలనీలలో రోడ్లు అన్నింటిని దశలవారీగా చేస్తామని బల్దియా అధికారులు చెబుతున్నారు. గతంలో వేసినట్లుగా పెండింగ్‌లో ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి వచ్చిన రోడ్లకు ఇకపై నెలా, రెండు నెలల్లో పూర్తికానున్నాయి. ఈ రోడ్లకు ఆయా ప్రాంతాలలో కోట్లాది రూపాయలు ఖర్చు ఉన్నా, స్థానికంగా ప్రజలు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడడమే తమ లక్ష్యమని బల్దియా అధికారి ఒకరు తెలిపారు. ముఖ్య కూడళ్లలో బోనాల వరకు పూర్తి చేయాలన్న ఆలోచన ఉందంటున్నారు. ఈ విషయంలో బస్తీల, కాలనీవాసులు, వ్యాపార సంస్థల వారు సహకరించాల్సిన అవసరం ఉందంటు న్నారు. వచ్చే వర్షాకాలంలో ఎవరు రోడ్లు బాగలేవనకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకోసం బల్దియా ఎల్లప్పుడు ముందుంటుందంటున్నారు మరికొందరు అధికారులు.

కెటిఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారుతుంది : మాధవరం

బోయిన్ పల్లి డివిజన్ లో సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జూన్ 21.ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా మార్చారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఓల్డ్‌బోయిన్ పల్లి 119డివిజన్ లో బుధవారం మాధవరం కృష్ణారావు స్థానిక కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తో కల్సి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కోటి 16లక్షల రూపాయల తో పలు సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రం ఎంతో పురోభివృద్ధి చెందిందన్నారు.తెలంగాణాలో మరో సారి ముఖ్యమంత్రి గా ప్రజలు కేసీఆర్‌ను కోరుకుంటున్నారని ఆయన అన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్

నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

తార్నాకలో పూర్తి అయిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

తార్నాక, జూన్ 21 ప్రభాతవార్త: స్కూల్ పిల్లలకు, పాదాచారులు సురక్షితంగా రోడ్డును దాటేందుకు ఉపయోగపడే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను రెండు రోజుల్లో ప్రారంబించనున్నట్లు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తార్నాక సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద రూ. 2.6 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌ను అధికారులతో కలిసి డిప్యూటీ మేయర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శ్రీలత శోభన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికి ఉపయోగపడేవిదంగా లిఫ్ట్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ సువర్ణ, ఏఈ వెంకటేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొ.జయశంకర్‌కు ఘననివాళి

జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

దుండిగల్, జూన్ 21 ప్రభాతవార్త : ఆచార్య ప్రొ.జయశంకర్ వర్ధంతి సందర్భంగా దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రా సాధనలో జయశంకర్‌సార్ ఎనలేని సేవలందించారన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మా రావు, కమీషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్ భరత్‌కుమార్, మేనేజర్ సునంద, ఆర్‌వో శ్రీహరిరాజు, ఏఈ ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రశాంతమైన జీవనానికి యోగా సాధన మార్గం చూపుతుంది

వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, జూన్ 21 ప్రభాతవార్త: ప్రశాంతమైన జీవనానికి యోగా సాధన మార్గం చూపుతుందని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఒ.యూ ఆర్ట్స్ కాళాశాల ముందు ఏర్పాటు చేసిన యోగా సాదన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యోగాతో ఆరోగ్య పరిరక్షణ పెరుగుతుందన్నారు. ఒ.యూ దూర విద్యద్వార ఈ ఏడాడి నుంచి యోగా కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎన్‌సిసి అధికారి డి.సుమన్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంఆర్సీ డైరెక్టర్ ప్రొ.టి.మృణాళిని, కె.ఎం. వేణుగోపాల్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.వీరయ్య, ప్రొ.సత్యనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ అక్షర వాగ్దేవి పాఠశాలలో యోగా డే

ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం

తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంలో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి,ప్రభుత్వవిప్ ప్రభాకర్‌రావు,ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్ కుమార్‌గౌడ్

బోగంబజార్, జూన్ 21ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీవారి కళ్యాణోత్సవంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవలో భాగంగా శ్రీవారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎం .ఎస్.ప్రభాకర్ రావు, నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్,బిఆర్ఎస్ నాయకులు సంజయ్,అభిషేక్, మురళీ,ఆశ్విన్,లక్ష్మినారా యణ,పవన్,శ్రీకాంత్, నరేందర్,వాల్మీకి, యూసుప్,ఇక్బాల్,మాజీద్,ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాస్‌శర్మ, ధర్మకర్తలు అమరేందర్,సురేష్, నాయక్,అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేదపండితు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిన్ని సన్మానించారు.

జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న

అడ్డగుట్టలో ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట,జూన్ 21 ప్రభాతవార్త: తెలంగాణ తొలిదశ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ తెలిపారు. బుధవారం అడ్డగుట్టలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు వై.సత్తయ్య గౌడ్,పెండెం మనోహర్, శ్రీనివాస్ గౌడ్, వసంత, పొన్నాల రాజు, గోపి, గౌస్, మహ్మద్, ఇస్మయిల్, అయోధ్య, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిలో కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటాం

మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక

రెజిమెంటల్ బజార్‌లో తాగునీటిలో మురుగునీరును పరిశీలిస్తున్న కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,జూన్ 21 ప్రభాతవార్త: తాగు నీటిలో మురుగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికి జలమండలి అధికారులకు సూచించారు. బుధవారం రెజిమెంటల్ బజార్‌లో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటిలో మురుగునీరు కలుషితం అవుతుందని స్థానికులు అమె దృష్టికి తెచ్చారు. ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జలమండలి అధికారులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సెక్షన్ మేనేజర్ హకీంకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ రవిందర్, ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరుల స్థూపం ప్రారంభించే అర్హత కెసిఆర్‌కు లేదు

టిపిసిసి ఎస్సీవిభాగం రాష్ట్ర కన్వీనర్ తోట లక్ష్మీకాంతరావు

హైదరాబాద్,జూన్ 21,ప్రభాతవార్త: 1200మంది అమరవీరులకు అన్యాయం చేసి నిరంకుశ పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ అమరుల స్థూపం ప్రారంభించే అర్హత లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ తోట లక్ష్మీకాంతరావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగంతోపాటు పదిలక్షల ఆర్థిక సహాయం చేస్తామని సాక్షాత్తు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించి విస్మరించారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎంతమంది అమరవీరుల కుటుంబాలను ఆదుకుందో ప్రస్తుతం వారి పరిస్థితి ఏమైనా మెరుగుపడిందా అనే విషయంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తామన్న కెసిఆర్,ఇప్పటికైనా తన మాటను నిలపుకుని సిఎం పదవికి రాజీనామా చేసి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని అమరవీరుల సాక్షిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఒలింపిక్ డే రన్‌ను విజయవంతం చేయాలి : జంపనప్రతాప్

బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో ఒలింపిక్ డే జెర్సీని ఆవిష్కరిస్తున్న జంపనప్రతాప్, నంద కిషోర్

కంటోన్మెంట్,జూన్ 21 ప్రభాతవార్త: అంతర్జాతీయ ఒలింపిక్‌డే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్రీడాకారులు, విద్యార్థులు, యువకులు పాల్గొనాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బుధవారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో క్రీడాకారులతో సమావేశమై పలు సూచనలు ఇచ్చారు. ఈ నెల 23న అంతర్జాతీయ ఒలింపిక్ డేను పురస్కరించుకొని సికింద్రాబాద్ జింఖానా మైదానం నుంచి ఎల్బీస్టేడియం వరకు నిర్వహించే ఒలింపిక్ డే రన్‌ను విజయవంతం చేసేందుకు ఉత్సాహ వంతులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ నంద కిషోర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుకుమార్ గౌడ్, సత్య నారాయణ, సాయిబాబా యాదవ్, కుమార్, గౌరి శంకర్, వరప్రసాద్, మౌలా, యాదగిరి పాల్గొన్నారు.

యోగలో పాల్గొన్న బిజెపి నాయకులు

అప్జల్‌గంజ్, జూన్ 21 ప్రభాతవార్త: ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర కార్యాల యంలో బుధవారం నిర్వహించిన యోగ కార్య క్రమంలో పాల్గొన్న కార్యాలయ సమన్వకర్త డి.గోపాల్‌జీ పాల్గొన్నారు.

నందమూరి తారక రామారావు ఒకవ్యక్తికాదు వ్యవస్థ: కె.వి.రమణాచారి

అభినందన ఎన్టీఆర్ అవార్డులతో మురళీమోహన్, జయచిత్రలను సత్కరించిన రమణాచారి, లక్ష్మీనారాయణ, భవాని, దైవజ్ఞశర్మ

నాంపల్లి. జూన్ 21 ప్రభాతవార్త : మేఘానికి విలువ ఘర్జించినప్పుడుకాదు వర్షించినప్పుడు... మానవజన్మకు సార్థక్యం ఆదర్శాలు వల్లించినప్పుడుకాదు వాటిని ఆచరించినప్పుడని, తానొక నటుడుగా అన్నిపాత్రలను అలవోకగా నటించి చూపించి ప్రజాజీవితంలో రాజకీయ నాయకుడుగా ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలు తీసుకొచ్చి నేటి నాయకులందరికీ ఆదర్శంగా నిలిచారని, ఎన్టీఆర్ ఒకవ్యక్తికాదు, వ్యవస్థ, కారణజన్ముడని, ఆయన్ను స్మరించుకోవడం పుణ్యమన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఎన్టీఆర్ తాను తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు ఈ సమాజమే దేవాలయం, ప్రజలంతా నాకు దేవుళ్లన్న ఏకైక ముఖ్యమంత్రి ఇది అనితరసాధ్యమన్నారు. ఈరోజుల్లో ప్రకాశిస్తున్న ఇద్దరు చంద్రులు చంద్రబాబు, చంద్రశేఖరరావులకు ప్రకాశాన్నందించిన మహా నుభావుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ అభినందన ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జె.డి.లక్ష్మీనారాయణ సభాధ్యక్షతన జరిగిన పద్మశ్రీ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి గౌరవ అతిథులు దైవజ్ఞశర్మ, ప్రభు, డా. కె.వి.కృష్ణకుమారి, వెంకటేశ్వరరావు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డా. ఇ.భవాని తదితరులతో కలిసి స్వర్ణోత్సవ కథానాయకులు ప్రముఖ సినీనటుడు, నిర్మాత, పార్లమెంటు సభ్యుడు మురళీమోహన్, ప్రముఖ సినీనటి డా. జయచిత్రలను ఘనంగా సత్కరించి అభినందన ఎన్.టి.ఆర్ అవార్డులను ప్రదానం చేశారు.

కరువు భత్యాన్ని విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్

చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని పెన్షనర్లకు బకాయి ఉన్న మూడు కరువు భత్యాన్ని(డిఎ) వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభ

బీఆర్ఎస్ నేత హన్మంతరావు మృతి.. నివాళ్లర్పించిన మంత్రి

హన్మంతరావు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, జూన్ 21 ప్రభాతవార్త : బన్సీలాల్‌పేట్ డివిజన్ హమాలీబస్తీకి చెందిన హన్మంతరావు మృతిపట్ల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. హన్మంతరావు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి బుదవారం హమాలీబస్తీలోని ఆయన నివాసానికి వెళ్ళి పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బౌద్ధనగర్‌లో యోగాడే

సికింద్రాబాద్, జూన్ 21 ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుదవారం తెల్లవారుజామున బౌద్ధనగర్ రోడ్డులో మాజీ కార్పొరేటర్ పి. స్వరూపా, బీజేపీ నేతలు రవిప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు యోగా గురువు జయరాజు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నిజాంబాద్ ఇంచార్జి వెంకటరమణ, కందాడి నాగేష్‌రెడ్డి, వీఎస్‌రాజు, దత్తు, సుధాకర్, శ్యామ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

యోగాపై చైతన్య కార్యక్రమాన్ని చేపట్టిన వైద్య ఉద్యోగులు

యోగాపై చైతన్యం కలిగిస్తున్న ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సుల్తాన్‌బజార్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ భారత్‌లో డాక్టర్లు, నర్సులు, సిబ్బంది యోగాపై విస్తృతంగా చైతన్య కార్యక్రమాన్ని చేపట్టారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు యోగా అసనాలు వేశారు. యోగా గురించి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి వివరించడం జరిగింది. ఆయనతోపాటు హెల్త్ సూపర్‌వైజర్ నర్సుభాయి, స్టాఫ్ నర్సులు కీర్తి, లతా, ఎఎన్ఎంలు ఇందిరా, రాధ, పద్మ, సుహాసిని, జయ, సునితా, అశా వర్కర్లు మాధవి, పుష్పా, అమరావతి, అనురాధ, లలిత, ఉమా, శ్రీదేవి, సబిత, జమున, లావణ్య, మహానంద, దేవి, లిఖిత, సుజాత, వనజ తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రొ.జయశంకర్‌సార్ సేవలు మరువలేనివి

ఫాక్స్ చైర్మన్ బాల్‌రెడ్డి

ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న యాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

దుండిగల్, జూన్ 21 ప్రభాతవార్త : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటి పరిధి భౌరంపేట లోని పిఎసిఎస్ వద్ద చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమనాయకుడిగా ప్రొ.జయశంకర్‌సార్ కెసిఆర్ ఆప్తుడుగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, స్వరాష్ట్రం ఎందుకు అవసరమో ప్రజలకు అవగాహనకు కల్పిస్తూ ఉద్యమాన్ని ఏకతాటిపై ముందుకు నడిపించిన పోరాట యోదుడు జయశంకర్‌సార్ అన్నారు. నాలుగు దశాబ్దాలు ఉద్యమాన్ని సజీవంగా ఉంచడంలో కీలకపాత్రం పోషించారని పేర్కొన్నారు. శ్రీకృష్ణకమిటికి తెలంగాణ ఏర్పాటు అవశ్యకతను బలంగా వినిపించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మురళీయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

మతాలకు అతీతంగా అభివృద్ధి

కార్మిక నాయకుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి

మజీద్‌లోని ఉత్సవాలలో పాల్గొన్న వి.శ్రీనివాస్‌రెడ్డి

ధర్నాచౌక్, జూన్ 21, ప్రభాతవార్త: మతాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోం దని కార్మిక నాయకుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సీఎం కేసీఆర్ పిలుపు మేరకు మతసామరస్య కార్యక్రమాన్ని కవాడిగూడ డివిజన్‌లోని అలాంగిర్ మజీద్‌లో బీఆర్ఎస్ నాయకుడు కల్వ గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు కుల మతాలకు అతీతంగా కలసి మెలసి అన్ని పండుగలు నిర్వహించుకోవటం దేశానికే ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ నాయకులు ఎం.డి. రఫీక్, షబ్బీర్, రజాక్, ఇస్మాయిల్, అలీమ్, ఖాజిమన, మున్నీర్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు రోహిత్ కుమార్, రేషం మల్లేష్, నేత శ్రీనివాస్, రమేష్, సిరిగిరి శ్యాం, కార్తీక్ యాదవ్, టక్కర్ శ్రీనివాస్, సాయినాథ్, వంశీ, శంకర్‌సాయి, పాండు, బబ్లూ, అశోక్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నూతన కమిటీ ఎన్నిక

ధర్నాచౌక్, జూన్ 21, ప్రభాతవార్త: సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నూతన కమిటీ టీడీపీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. బుధవారం జరిగిన పార్టీ సమావేశం అనంతరం 23 మందితో నూతన కమిటీని ఆయన ప్రకటించగా సభ్యులందరూ ఆమోదించారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా పి.సాయిబాబాను ఎంపిక చేయగా, ఉపాధ్యక్షులుగా వల్లారపు శ్రీనివాస్, ఆవుల అనీలన, కట్టా రాములు, జాకబ్ (బాల నర్సింహులు), ప్రమీల ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నల్లెల్ల కిషోర్, పలుస బాలరాజ్ గౌడ్‌ను, అధికార ప్రతినిధులుగా పెంటం రాజు, ఓ.వెంకటేష్ చౌదరి, కోశాధికారిగా రామ్ చందర్‌గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మల్లేష్ యాదవ్, జి.మధుసూదన్, ఎం.ఎం.లయూకుద్దీన్, రాపోలు సురేష్, భవానీ శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, సి.విట్టల్, చిట్యాల రామకృష్ణమూర్తి, హెచ్ సుభాష్ నాయక్, ఎం.నర్సింహ, కార్యదర్శులుగా కృష్ణ స్వామి, అబ్దుల్ వహీద్‌లు ఎంపికయ్యారు.

ప్రభుత్వం అన్ని మతాల ఆచారాలను గౌరవిస్తుంది : మంత్రి తలసాని

ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో శాంతి యాగంలో పాల్గొన్న మంత్రి తలసాని

బేగంపేట జూన్ 21,ప్రభాతవార్త : తెలంగాణా ప్రభుత్వం అన్ని మతాల ఆచారాలు.సంస్కృతులను గౌరవిస్తుందని,రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య,పాడిపరిశ్రమల అభివృద్ధి సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్‌తో కల్సి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన శాంతియాగం,చండీహోమం,పూర్ణాహుతిలో ఆయన పాల్గొన్నారు. ఆలయం ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలో వివిధ భాషలు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని చెప్పారు.తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాలు,గణేష్ నవరాత్రులు,రంజాన్,క్రిస్మస్ తదితర పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేసారు.ఆలయాలు మసీదులు చర్చిల అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి లక్షల బంది భక్తులు వచ్చారని,ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ప్రభుత్వం అన్ని రకాలైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు.సుమారు 1200 కోట్ల రూపాయల వ్యయంతో చరిత్రలో నిల్చిపోయే విధంగా యాదాద్రి ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణ,ఈ ఓ మనోహర్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారత్‌స్వాభి మాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

పార్క్‌లో యోగ దినోత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు సవిత,విహెచ్‌పిప్రతినిధులు ఎన్.లక్ష్మన్‌రావుగుప్త

అప్జల్‌గంజ్, జూన్21 ప్రభాతవార్త: ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం భారత్‌స్వాభి మాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడులను నిర్వ హించారు. ఈకార్యక్రమంలోయోగ ట్రైనర్ సవిత,విహెచ్‌పి కోఠి ప్రముఖ్ ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, రమేష్‌యాదవ్, అరుణ్‌సింగ్,అశీష్, శివరతన్ తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్ ఇండోర్ స్టేడియంలో యోగా దినోత్సవం

యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,జూన్ 21 ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీ వివేకానంద యోగా సమితి,ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో కాటేదన్ ఇండోర్ స్టేడియంలో యోగా దినోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,మాజీ కార్పొ కౌన్సిలర్ టి.ప్రేమ్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. యోగా గురువులు భద్రయ్య, మాతాజీ మీనా,చంద్రారెడ్డి, మదెందర్‌లను సన్మానించారు.

115వ రోజుకు చేరిన సూపర్‌మ్యాక్స్ కార్మికుల నిరాహారదీక్ష

నిరాహార దీక్ష చేస్తున్న సూపర్‌మ్యాక్స్ కంపెనీ కార్మికులు

జీడిమెట్ల, జూన్21 ప్రభాతవార్త: గత 115 రోజులుగా సూపర్ మ్యాక్స్ కంపెనీ కార్మికులు చేస్తున్న నిరహార దీక్షకు బుధవారం సీపీఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ 850 మంది కార్మిక సోదర సోదరీమణులు 11నెలలుగా జీతాలు లేక తినడానికి తిండి లేక పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ.ఎస్.రావుని ప్రశ్నించడంతో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఈనెల 26న సమస్య పరిష్కారానికి అడుగులు వేసేదిశగా కృషి చేస్తామని తెలిపారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
GHMC

నిట్ నం. 15/EE-6/CRZ/GHMC/2023-24 తేది: 20.06.2023

పని నామం : CC రోడ్డు మరియు SW నాలాల పనులు. అంచనా మొత్తం (రూ.లక్షలలో) : 224.15. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ,సమయం మరియు తేది మరియు సమయం : డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 23.06.2023 సా.4.00గం. బిడ్స్ స్వీకరణకు చివర తేది : 30.06.2023 సా.4.00గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం: శ్రీ ఎం.సీట్ సింగ్, EE, డివిజన్-6, CRZ, GHMC, హైదరాబాద్. ఫోన్ నెం. 9154960551. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in పై చూడవచ్చును. గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% బయానా పొందవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నెం:6, వార్మినార్ జోన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.

DIPR.No.3472-PP/CL/Advt/1/2023-24 తేదీ: 21.06.2023

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DIST., AT L.B.NAGAR
O.S.NO. 409 OF 2023

Bewtween:
Smt. Tangirala Poshini & Others
...PLAINTIFFS
AND
The Tahsildar, Balapur Mandal & All concerned
...DEFENDANTS

NOTICE

To:
ALL CONCERNED
...DEFENDANT NO.2

Please take notice that the above named plaintiffs filed the above said case for declaration of declaring the plaintiffs are the legal heirs of late Sri. Tangirala Ramachander, which is posted on 18/07/2023 for your appearance, therefore you are hereby advised to appear before the above said Hon'ble court on 18/07/2023 at 10.00AM either in person or through counsel, failing which the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
Sd/- N. Bojjaiah
Advocates,
Counsel for the Plaintiffs
Meerpet, Hyderabad-97
Ph.No.: 9440484059

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH) AT ERRAGADDA
ABR.CF.No: 61 OF 2023

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, MEHDIPATNAM BRANCH, represented by its Foreman/Branch Manager. ...DISPUTANT
AND
MR. MOHAMMED AZAM & OTHERS ...OPPONENTS

OPP NO:1: MOHAMMED AZAM, S/O MOHAMMED YAKUB, OCC: CAB OWNER, CAR NO. TS104A9195, R.G.I.A, SHAMSHABAD, HYDERABAD-501002. H.NO: 1-8-502/3, VIKAR NAGAR, PRAKASH NAGAR, NEAR WATER TANK, BEGUMPET, HYDERABAD-500016.
OPP NO.2: MOHAMMED IQBAL, S/O MOHAMMED IBRAHIM, OCC: PROP, M/S ROYAL FABS AND ENTERPRISES, (ROLLING SHUTTERS), #4-32-41/86, ALLWYN COLONY, NEAR K.L. BAR, KUKATPALLY, HYDERABAD-500072 R/O H.NO: 4-6-137/38/B, SAI NAGAR, ALLWYN COLONY, KUKATPALLY, HYDERABAD- 500072.
OPP NO.3: MOHAMMED AIJAZ, S/O MOHAMMED ISMAIL, OCC: PROP M/S. A TO Z MOBILES, #4-32-396, PLOT NO. 996, ALLWYN COLONY, OPP: HANUMAN TEMPLE, KUKATPALLY, HYDERABAD-500072. R/O H.NO: 42-592/10/2, SHIRIDI HILLS, ANJAIAH NAGAR, JAGATHGIRI GUTTA, HYDERABAD-500037.
OPP NO.4: PARVATHAPURAM RAVI, S/O PARVATHAPURAM VENKATA, OCC: PROP M/S. SRI BALAJI KIRANA AND GENERAL STORE, #4-32-552/17, SAI NAGAR, ALLWYN COLONY, KUKATPALLY, HYDERABAD-500072.
OPP NO.5: ABDUL RAHIM, S/O LATE GULAM DASTAGIR OCC: LAND LORD, R/O PLOT NO.237, NEW H.NO: 2-15-279, 2ND FLOOR, KARKHANA BASTHI SECUNDERABAD-500015.

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.1,69,084/- (One Lakh Sixty Nine Thousand Eighty Four Rupees only) and the same is posted to 13-07-2023 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator Hyderabad (South) at Erragadda, at 03.00 P.M. If you fail to attend the office of deputy Registrar of chits /Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH) AT ERRAGADDA
ABR.CF.No: 63 OF 2023

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, MEHDIPATNAM BRANCH, represented by its Foreman/Branch Manager. ...DISPUTANT
AND
MR. MOHAMMED JAFER & OTHERS ...OPPONENTS

OPP NO.1: MOHAMMED JAFER, S/O MOHAMMED FAQRUDDIN, W/AS: ASSISTANT ENGINEER, EMP. CODE: 01047591, O/O AE/OP/RETHIBOWLI-42. RETHIBOWLI DIVISION, T.S.S.P.D.C.L., RETHIBOWLI, MEHDIPATNAM, HYDERABAD-500028. R/O H.NO:16-1-*24/392, LCH COLONY, SAIDABAD COLONY, SAIDABAD, HYDERABAD-500059.
OPP NO.2: KHANDI SATHISH KUMAR, S/O KHANDI KONDAL REDDY, W/AS : LINE INSPECTOR, EMP.CODE: 1047306, O/O AE/OP/SHAIKPET-40. RETHIBOWLI DIVISION, T.S.S.P.D.C.L., 7 TOMBS ROAD, SHAIKPET, HYDERABAD-500008. R/O H.NO: 4-21, BUDDHA NAGAR, OPP: LIFE SPRING HOSPITAL, PEERZADIGUDA, BODUPPAL, HYDERABAD-500092.
OPP NO.3: NENAVATH RAMLAL, S/O LATE NENAVATH KISTYA, W/AS: LINE INSPECTOR, EMP.CODE: 1072546, O/O AE/OP/RETHIBOWLI-42. RETHIBOWLI DIVISION, T.S.S.P.D.C.L., RETHIBOWLI, MEHDIPATNAM, HYDERABAD-500028. R/O PLOT. NO: 115, TIRUMALA NAGAR COLONY, JILLELAGUDA, BADANGPET, BALAPUR, HYDERABAD-500058.
OPP NO.4: SHAIK IMRAN ALI, S/O SHAIK IKRAM ALI, W/AS: LINE MAN, EMP. CODE: 1078628, O/O AE/OP/RETHIBOWLI-42, RETHIBOWLI DIVISION, T.S.S.P.D.C.L., RETHIBOWLI, MEHDIPATNAM, HYDERABAD-500028 R/O H.NO: 10-1-974/9/2, OPP. ROCK MEMORIAL HIGH SCHOOL, AC.GUARDS, KHAIRATABAD, HYDERABAD- 500004.
OPP NO.5: CHENAGANI NAGAIAH, S/O CHENAGANI LINGAIAH, W/AS: LINE MAN, EMP.CODE:1078627, O/O AE/OP/RETHIBOWLI-42. RETHIBOWLI DIVISION, T.S.S.P.D.C.L., RETHIBOWLI, MEHDIPATNAM, HYDERABAD-500028 R/O H.NO:8-1-284/OU/11/B-3, O U COLONY, SHAIKPET, HYDERABAD-500008.
OPP N0.6: PITTALA SIVA PRASAD, S/O PITTALA JAGANNADHA RAO, OCC: LAND LORD, R/O H.NO: 15-1-24/380, FLAT NO. 302, 3RD FLOOR, LCH COLONY, SAIDABAD COLONY, HYDERABAD-500059.

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.2,49,480/- (Two Lakhs Forty Nine Thousand Four Hundred Eighty Rupees only) and the same is posted to 13-07-2023 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator Hyderabad (South) at Erragadda, at 03.00 P.M. If you fail to attend the office of deputy Registrar of Chits/Arbitrator on Lhat day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసులతో పాటు ప్రతి పౌరునికి బాధ్యత ఉంటుంది

సిఐ ఆంజనేయులును మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిస్తున్న యూసుఫ్‌నగర్ సంక్షేమ సంఘం

యూసుఫ్‌గూడ, జూన్ 21, ప్రభాతవార్త : శాంతి భద్రతలను పరిరక్షిం చడంలో పోలీసులతో పాటు ప్రతి పౌరునికి బాధ్యత ఉంటుందని అల్లాపూర్ సిఐ ఆంజనేయయులు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో యూసుఫ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిఐ ఆంజనేయులును కలిసి శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈప్రాంతం అంతా రెండు మూడు పోలీస్‌స్టేషన్ పరిదిలో ఉండేదని ప్రస్తుతం స్థానికంగా కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంతో సౌకర్యంగా మారిందని ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు ఉన్న నేరుగా తమ వద్దకు వచ్చి ఫిర్యాదు చేసుకోవచ్చని పైంట్లీ పోలీస్ అనే పద్ధతిలో అన్ని విధాల ప్రజలకు సహకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎమ్‌డి మహబూబ్ ఆలీ పాషా, ఉపాధ్యక్షులు నార్వపురం నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి ఫక్రుద్దీన్, జాయింట్ సెక్రటరీ నీడికొండ నర్సింహ, సైదులు, సయ్యద్‌రియాజ్, అస్సుబాయ్, హమీద్, సత్తార్, అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి దీక్షను భగ్నం చేసిన పోలీసులు

జీడిమెట్ల, జూన్ 21 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి దేవేంద్రనగర్‌లో డబుల్ బెడ్ రూం ఇళ్ళ పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వైఖరికి నిరసనగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్‌నాయకుడు సొంటిరెడ్డి పున్నారెడ్డి 36 గంటల నిరాహారదీక్ష చేస్తున్నట్లు తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సొంటిరెడ్డి పున్నారెడ్డిని గృహ నిర్భందం చేసి అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించి దీక్షను భగ్నం చేశారు.

వార్త CLASSIFIEDS

LOST
★ I, LENKALAPELLY PRAVEEN S/o Lenkalapelly Mahender having lost original passport, passport no : W0600334, H.no: 2-75/1, Nijampet village, Bachupally while travelling from bachupally to nijampet village, if found please inform 9182754885.
(Ro.No.064082)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి రథోత్సవం

సంజీవరెడ్డి నగర్, జూన్ 21, ప్రభాతవార్త : బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి రథాన్ని లాగి రథో త్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవానికి ముందు డప్పు చప్పుళ్లతో వివిధ వేషధారణలు కలిగిన కళాకారులు ఆకట్టుకున్నారు. రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

వైభవంగా ఆధ్యాత్మిక దినోత్సవం

చార్మినార్, జూన్ 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం పాతబస్తీ చాంద్రాయణగుట్ట శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ చెన్న కేశవ స్వామి దేవాలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దినోత్సవం జరిగింది. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్, చాంద్రాయణగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు జుర్కి రాజేందర్ కుమార్, మందిరం కమిటి చైర్మన్ జుర్కి సంతోషిరాఫి పూజలు నిర్వహించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RED HILLS, AT HYDERABAD
ABR.CF.No: 865 OF 2015

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, (formerly known as Margadarsi Chit Fund Limited)
HIMAYATH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager. ...DISPUTANT
AND
Mr Belde Govind Kumar & 3 Others ...OPPONENTS

OPPONENT NO.1
Mr Belde Govind Kumar S/O B. Narayana Gupta, A/a 40 yrs, Occ: Proprietor, M/S Sai Collection (Traveling Goods) # 5-4-726/D, Nampally Station Road, Abids, Hyd. R/O H.No: 1-5-335/4/A, Road No:8, New Maruthi Nagar, Kothapet, Hyd. Previous address: R/O H.No: 14-5-199, Chudi Bazar, Begum Bazar, Hyd.
OPPONENT NO. 2
Mr Belde Shiv Kumar S/o B. Narayana Gupta, A/a 38 yrs, Occ: Prop, M/S S K Enterprises (Furniture & Toys Sales) H.No: 5-8-171/1, 21st Century Complex, Nampally, Hyderabad. R/o H.No: 1-5-335/4/A, Road No: 8, New Maruthi Nagar, Kothapet, Hyd. Previous address: R/O H.No: 14-5-199, Chudi bazar, Begum bazar, Hyd-500012.
OPPONENT NO. 3
Mr Kolluri Naga Raju S/O K. Siddaiah, A/a 35 yrs, Occ: Propreitor, M/S Kanishk Wedding Cards (Wedding Card Sales) H.No: 4-8-757/1, Gowliguda, Hyderabad. R/o 8th Block, 43/B, Janapriya Township, Mallapur, Hyd-500040.
OPPONENT NO. 4
Mr Belde Venkatesh, S/O B. Narayana Gupta, A/a 42 yrs, Occ: Partner, M/S S V Cards (Wedding Cards Marketing). H.No: 5-1-997, Gowliguda, Hyd. R/O H.No: 1-5-335/4/ A, Road No: 8, New Maruthi Nagar, Kothapet, Hyd. Previous Address: R/O H.No: 14-5-199, Chudi Bazar, Begum Bazar, Hyd-500012.

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.96,169/- (Rupees Ninety Six Thousand One Hundred Sixty Nine Only) same is posted to 05/07/2023 for your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, Redhills, at Hyderabad at 11.00 A.M If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RED HILLS, AT HYDERABAD
ABR.CF.No: 606 OF 2022

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, (formerly known as Margadarsi Chit Fund Limited)
HIMAYATH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager. ...DISPUTANT
AND
Mrs. Buran Mohan Bai & 7 Others ...OPPONENTS

OPPONENT NO. 1: Mrs Buran Mohan Bai W/o B Prem Das, DOB:01/01/1962, Occ: Property Holder, R/o H.No.2-2-1107/10, Tilak Nagar, New

ఫ్లై ఓవర్ నిర్మాణ సంస్థపై కేసు నమోదు : సిపి డిఎస్ చౌహాన్

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిపి చౌహాన్ ఇతర అధికారులు

మన్సూరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ సాగర్ రింగ్‌రోడ్ చౌరస్తా వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణపనుల్లో జరిగిన ప్రమాదంలో 7 గురికి గాయాలు కాగా అందులో ముగ్గురి తలకు తీవ్రగాయాలు అయినట్లు ఎల్‌బినగర్ పోలీసులు తెలిపారు. సాగర్ రింగ్‌రోడ్ నుండి బైరామల్‌గూడ వెళ్లే దారిలో ఫ్లై ఓవర్ నిర్మాణంన జరుగుతుంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ కుమార్, శంకర్‌లాల్, పునిత్ కుమార్, జితేందర్‌కుమార్, హరిరామ్, విక్కీకుమార్‌లు ఉండగా కరీంనగర్‌కు చెందిన గోపాలకృష్ణ లు కూలీలుగా విధుల్లో చేరారు.అయితే బుధవారం ఉదయం 3గంటల సమయంలో పిల్లర్ టూ పిల్లర్‌ల మద్య స్లాబ్ వేస్తుండగా ఒక్కసారిగా పిల్లర్ కూలిపోయింది. దీంతో అక్కడే పనుల్లో ఉన్న కూలీల మీద స్లాబ్ పడడంతో తీవ్రగాయాలు పాలైనారు. దీంతో విషయం తెలుసుకున్న ఎల్‌బినగర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. ఐతే గాయపడిన వారిలో రోహిత్‌కుమార్, పునీత్‌కుమార్, శంకర్‌లాల్‌ల తలకు తీవ్రగాయాలు కాగా జితేందర్ అనే వ్యక్తికి ఎడమ కాలుకు గాయాలు అయ్యాయి, దీంతో వెంటనే వారికి మెరుగైన వైద్యం కోసం నగరంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే రాచకొండ సిపి డిఎస్ చౌహాన్, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, ఏసిపి శ్రీదర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను తెలుసుకున్నారు. ఈ మేరకు ఫ్లైఓవర్ నిర్మాణ సంస్థ బిఎస్‌సిపిఎల్ కంపెనీ నిర్లక్ష్యం మూలంగానే ఈ ఘటన జరిగిందని కంపనీలో మేస్త్రీగా పనిచేస్తున్న రవికుమార్ ఎల్‌బినగర్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదుచేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

దశాబ్ది పేరిట బీఆర్ఎస్ దగా : రామ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, జూన్ 21 ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మరోసారి దగా చేస్తుందని ఎల్బీనగర్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంఛార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి విమర్శించారు. దశాబ్ది దగా కార్యచరణపై సమీక్ష సమావేశంలో భాగంగా బుధవారం చైతన్యపురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రోగ్రాం ఇంచార్జ్ సంకేపల్లి సుధీర్‌రెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డిలు గురువారం చేపట్టే నిరసన కార్యక్రమానికి సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రబుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రబుత్వం చేస్తున్న కార్యక్రమాలను దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సూచన మేరకు గురువారం ఉదయం 9గంటలకు చైతన్యపురి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనుండి దిల్‌సుఖ్ నగర్‌వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గత 10 సంవత్సరాలకాలంగా ప్రభుత్వం అన్ని విషయాలలో వైఫల్యం చెందిందన్నారు. బాధిత ప్రజలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ నాయకులు కార్యకర్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండా సురేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, నర్సింహా యాదవ్, వేణుయాదవ్, స్వర్ణమాధవి, మతీన్‌భాయ్, మాక్సూద్‌అలీ, రాజశేఖర్, రమేష్ నాయక్, జైపాల్‌రెడ్డి, శ్రీధర్, కృష్ణారెడ్డి, రోహిత్‌రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి అధికార ప్రతినిధిగా దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

రేవంత్‌రెడ్డిని కలిసిన రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, జూన్ 21 ప్రభాతవార్త: లింగోజిగూడ కార్పొరేటర్, జీహెచ్ ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి టిపిసిసి అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా దర్పల్లి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రబుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు. అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా రేవంత్‌రెడ్డిని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.

స్మశాన వాటికలు, ఈద్గాలలో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు : శాంతిశేఖర్

విద్యుత్ పోల్స్ పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జూన్ 21 ప్రభాతవార్త : నాచారం డివిజన్‌లో ఉన్న హిందు స్మశాన వాటికలు, ఈద్గాలలో విద్యుత్ సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. రూ. 7లక్షల వ్యయంలో హిందు స్మశాన వాటిక, ఎర్రగుంట ఈద్గా, హెచ్ఎంటీ నగర్ మసీదు, పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న ఎస్సీ స్మశానవాటిక, అన్నపూర్ణ కాలనీలో బుడగ జంగాల స్మశాన వాటిలల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ పోల్స్‌కు కార్పోరేటర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విధ్యుత్ ఏఈ ప్రత్యూష, లైన్‌మెన్ ఉమేష్, నాయకులు మల్లేష్‌యాదవ్, ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్, బిక్షపతి, సాయిలు, సాయిజన్ శేఖర్, నరసింహ్మ, కట్టబుచ్చన్న గౌడ్, రవి, భాగ్య, రెబల్ రాజు, మురళి, శివ, శ్రీనివాస్, బుడగ జంగాల ప్రతినిధులు నరసింహ్మ, అంజయ్య, కిష్టయ్య, శంకర్, అశోక్ తధితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్య ప్రశాంతత : యోగా గురువులు

వనస్థలిపురం, జూన్ 21 ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీ పార్కులో రాజీవ్‌గాంధీ పార్కువాకర్స్ అసోసియేషన్, యోగాబృందం ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్‌రావు యోగాసనాలు, ధ్యాన్యంపై తదితర అంశాలను వివరించి చేసి చూపించారు. యోగా గురువు సుదర్శన్‌రెడ్డి ప్రార్థనతో ప్రారంభమైన కార్యక్రమంలో యోగా గురువు వెంకటేశ్వర్లు యోగా వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ప్రతిఒక్కరూ యోగా చేయాలని తద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. యోగా మన పూర్వీకులు మనకిచ్చిన వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బి.ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ 3వ సారి ముఖ్యమంత్రి కావాలని హోమం : చైర్‌పర్సన్ అనితానాయక్

హోమం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ అనితానాయక్ తదితరులు

మలక్‌పేట, జూన్ 21 ప్రభాతవార్త : కెసిఆర్ 3వ సారి ముఖ్యమంత్రి కావాలని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్ ఆధ్వర్యంలో బుధవారం మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లోని శ్రీ గరుఢ అభయాంజనేయస్వామి ఆలయంలో హోమం నిర్వహించారు. సిఎం కెసిఆర్, హోంమంత్రి మహమూద్ అలీల సహకారంతో నగరంలోని మార్కెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బట్కిరి విద్యానంద్, లలిత, రాముయాదవ్, నరేష్, యాదగిరి, ఆలయ ఛైర్మన్ దడువై రాఘవేందర్, అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, కట్టా మల్లేషం, కృష్ణ, బట్కిరి విజయానంద్, కుమార్, ఎస్‌జిఎస్ దామోదర్, కార్యదర్శి రవీందర్ రెడ్డి, పూజారి రామచంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం..

యోగా దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో యోగా చేస్తున్న సిబ్బంది

నేరెడ్‌మెట్, జూన్ 21 ప్రభాతవార్త: ప్రతినిత్యం యోగా చేయడం ద్వారా అనేక మానసిక రుగ్మతలు దూరం అవుతాయని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శైలజ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది పలు యోగ ఆసనాలను వేయడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక యుగంలో ఉద్యోగం, వ్యాపారం, సమయపాలన లేకపోవడంవల్ల యోగాకొరకు ప్రత్యేక సమయం కేటాయించలేకపోవడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం బాగుండాలంటే యోగా తప్పకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రమేష్, చంద్రయ్య, జగన్, రచన, గుణాకర్, వెంకటేశ్వర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం.. యోగ సాధన చేసిన నాయకులు

సరూర్‌నగర్, జూన్ 21 ప్రభాతవార్త: యోగా సాధనవల్ల ఏకాగ్రత పెరుగుతుందని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్ అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో జరిగిన యోగా దినోత్సవానికి ఆయన హాజరైన యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఆరంభమైన యోగ నేడు విశ్వవ్యాప్తమైందనీ ఇది మనకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ పస్నూరి బిక్షపతిచారి, కోడూరు సోమేశ్వర్, గాజుల మధు, భీంరాజు, బచ్చనమోని నర్సింహయాదవ్, దామోదర్‌రెడ్డి, వికీ 2 సాగర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

న్యూగాయత్రీనగర్‌లో యోగా చేసిన అందెల... జిల్లెలగూడ న్యూ గాయత్రీ నగర్‌లో కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను విశ్వవ్యాప్తం చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని అన్నారు. కాగా ఈ యోగా దినోత్సవంలో మీర్‌పేట్ కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, కార్పొరేటర్ నీలా రవినాయక్, అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డి, సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లార్డ్స్ పాఠశాలలో బీరప్ప యోగ సాధన... యోగా దినోత్సవాన్ని జిల్లెలగూడలోని లార్డ్స్ హైస్కూల్‌లో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఛైర్మన్ సిద్దాల బీరప్ప యోగ ప్రాముఖ్యతను తెలిపి యోగ సాధన చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సిద్దాల శ్రీలత, బి.అనూరాధ, ప్రిన్సిపాల్ సతీష్, మీనారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో చక్కటి ఆరోగ్యం : భాగ్యలక్ష్మి

యోగా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జూన్ 21 ప్రభాతవార్త : యోగాతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా సలీంనగర్‌లో పార్కులలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రధాని మోడి ప్రపంచ స్థాయిలో యోగాను ప్రచారం చేసారన్నారు. ఈ సంవత్సరం వసుధైక కుటుంబం అనే నినాదంతో యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మనలోని శక్తిని మేల్కొలపడానికి యోగా చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ ఎం.కృష్ణ, అధ్యక్షుడు శశిప్రసాద్, సుందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సుధామణి పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో... శాలివాహననగర్ పార్కులో శాలివాహన వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.వెంకటేశ్వర్లు విచ్చేసి అందరితో ఆసనాలు వేయించారు. యెగాతో రోగనిరోదక శక్తి పెరిగి ఒత్తిడిని దూరం చేస్తుందనన్నారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి, ప్రేమ్‌కుమార్, సదానందం, మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సంస్కృతిపై అవగాహన కల్పించాలి : సైంటిస్ట్ వెంకట కృష్ణమూర్తి

కుషాయిగూడ,జూన్ 20, ప్రభాతవార్త: భావితరాలను నడిపించే పిల్లలకు మన సంస్కృతిపట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఎన్ఎఫ్సీ ఆటమిక్ ఎనర్జీ సీనియర్‌మేనేజర్, సైంటిస్ట్, భగవద్గీత నేర్చుకుందాం అనే సంస్థ వ్యవస్థాపకులు వెంకట కృష్ణమూర్తి పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గోల్డెన్ జూబ్లీ 2023-24, నూతన కార్యవర్గం ఇన్‌స్టాలేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 14 లక్షల మంది లయన్స్ సబ్యులు అనిర్వచనీయ రీతిలో అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షులుగా వై సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి సిహెచ్ అవినాష్, కోశాధికారి వీ.కిరణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఓం క్లబ్ సబ్యులు జిల్లా గవర్నర్ హరీష్‌రెడ్డి, కృష్ణప్రసాద్, ఇన్నారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, రమేష్‌లక్ష్మనన్, రాఘవయ్య, లక్ష్మీనరసింహ, అవినాష్, శివశంబిరెడ్డి, చింతం రఘు, రాము తదితరులు పాల్గొన్నారు.

మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే సాధనయే యోగా : ఎమ్మెల్యే మంచిరెడ్డి

యోగా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి తదితరులు

తుర్కయంజాల్, జూన్ 21 ప్రభాతవార్త : మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే సాధనయే యోగా అని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ జేయంఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం ప్రపంచయోగా దినోత్సవ వేడుకలను అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ అసోసియేషన్, వీన్ కరాట్ అకాడమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో యోగాసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఒక గంట యోగాను ఆచరిస్తే జీవితాంతం ఆరోగ్యంతో జీవించవచ్చన్నారు. దాదాపు 30 స్కూల్స్ 2000మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ మీనిందర్‌రావు, కరాటే అకాడమి మాస్టర్ నరేందర్, నాయకులు కందాడి లక్ష్మారెడ్డి, రామావత్ కళ్యాణ్‌నాయక్, వేముల అమరేందర్ రెడ్డి, కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీజులు కట్టలేని వారు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి: ఇబ్రాం శేఖర్

సరూర్‌నగర్, జూన్ 21 ప్రభాతవార్త: ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తూ ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలు స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించండి.. పేదరికాన్ని జయించండి.. విజయాలను సాధించండి అనే నినాదాలతో కూడిన వాల్ పోస్టర్లను బుధవారం ఆయన బడంగ్‌పేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదివితేనే మంచి ఫలితాలు సాధిస్తారనే ఆపోహ నుండి పేదలు బయటపడాలనీ కాయకష్టం చేసి పిల్లలను ప్రైవేటులో చేర్పించి అక్కడ ఫీజుల కట్టలేక మరింత పేదరికంలోకి దిగజారుతున్న వారు ఇప్పటికైనా మేల్కోవాలని సూచించారు. ప్రైవేటులో ఉత్తమ మార్కులు సాధించిన వారికి కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, ప్రచార మాధ్యమాలద్వారా విస్తృత ప్రచారం యాజమాన్యాలు కల్పిస్తున్నాయనీ అయితే ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ఫలితాలు సాధించినా వారికి ప్రచారం లభించకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో తాము ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల నుండి మంచి మార్కులు సాధించి టాపర్లుగా నిలిచే ప్రథమ, ద్వితీయ విద్యార్థుల ఫోటోలతో కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచారం చేస్తామని ఆయన వెల్లడించారు.

ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ చిరస్మరణీయులు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్ తదితరులు

వనస్థలిపురం, జూన్ 21 ప్రభాతవార్త : ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ పార్క్‌లో ఆయన విగ్రహానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచేఉంటారన్నారు. తెలంగాణ ఉద్యమంకోసం, ఉద్యమ భావజాల ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్నామని, ఆయన కలగన్న బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ బారాస అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు

చైతన్యపురి డివిజన్ మారుతినగర్‌లో ఘనంగా యోగా దినోత్సవం : కార్పొరేటర్ నర్సింహ్మగుప్త

ఎల్.బి.నగర్, జూన్ 21 ప్రభాతవార్త : చైతన్యపురి డివిజన్ మారుతినగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రంగా నరసింహగుప్తా, యోగా గురువు జానకిరామ్, నిర్వాహకులు భాస్కర్, పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచానికి యోగాను పరిచయం చేసి ఒక మంచి ధర్మ కార్యక్రమానికి నాంది పలికారని అన్నారు. ఆరోగ్యంతో పాటు జ్ఞానం కుటుంబపరంగా యోగ విశిష్టతను ప్రపంచానికి తెలియపర్చారని అన్నారు. ఈ సందర్భంగా పలు యోగ విన్యాసాలను చేశారు.

కేంద్ర పథకాలను క్షేత్ర స్థాయి నుండి ప్రచారం చేయాలి: శంకర్‌రెడ్డి

మోడీ పథకాలను వివరిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, జూన్ 21 ప్రభాతవార్త: గడచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రధాని నరేంద్ర మోడి పాలనలో ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో పోలింగ్ బూత్‌లు, శక్తి కేంద్రాల పరిధిలోని ఇంటింటికి ప్రచారం చేయాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు జూన్ 22వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేసి విజయవంతం చేయాలని కోరారు. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయకుండా ఇక్కడి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మోకాలడ్డుతున్న వైనాన్ని, కేంద్ర పథకాల పేర్ల మార్పు, కేంద్ర నిధుల మళ్ళింపు విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. అదే విధంగా కరోనా మహమ్మారి నుండి ప్రజలను కాపాడడానికి కేంద్రం చేయించిన ఉచిత టీకాల పంపిణీని ప్రజలకు గుర్తు చేయాలని శంకర్‌రెడ్డి కోరారు. కాశ్మీర్ అంశం, దేశ రక్షణ కోసం కేంద్రం తీసుకున్న చర్యలను సైతం ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రజలు బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పి బిజెపి వైపే మొగ్గు చూపెడతారని శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామిడి మహేందర్‌రెడ్డి, రవికుమార్, రామిడి శేఖర్‌రెడ్డి, గూడెపు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ కూలిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేయించాలి : మల్‌రెడ్డి రాంరెడ్డి

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, జూన్ 21 ప్రభాతవార్త : ఎల్‌బినగర్ సాగర్ రింగు రోడ్డు వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ ర్యాంప్ కొంత భాగం కూలిపోయిన సంఘటన తెలియడంతో ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రాంరెడడ్డి, గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. నిర్మాణ పనుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, నాణ్యత ప్రమాణాలను సరిగా పాటించలేదని ఆరోపించారు. చెరువు పరిధిలో క్రింది భాగం మట్టి గట్టిగా లేదని, సంబంధిత కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులు చేపట్టినట్లు ఆరోపించారు.

ఎన్నికల్లో లబ్దికోసమే ఫ్లై ఓవర్ నిర్మాణాలు : సామ రంగారెడ్డి

ఎన్నికల్లో లబ్ది పొందేందుకే వేగంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేపడుతున్నారని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం ఫ్లై ఓవర్ ర్యాంప్ నిర్మాణ పనుల్లో కొంతభాగం కూలిపోవడంతో సామ రంగారెడ్డి, కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. న్యాయ విచారణ చేపట్టిన తర్వాతనే శిథిలాలను తొలగించ